ANDHRA BHOOMI
HYDERABAD ANDHRA PRADESH
Phone Editorial—72127 Office Three Lines—72826
Reg. H. 309
Date = 25-4-70 = D.C
ఉదయం*
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి చందా రేట్లు

	శాశ్వత చందాదారు	పోస్టు ద్వారా	సర్కులేషన్ ద్వారా
ఒక సంవత్సరం	8-75	4-35	4-80
మూడు సంవత్సరాలు	11-00	18-00	14-50
అర్ధ సంవత్సరానికి	21-50	25-50	28-50
సంవత్సరానికి	42-00	50-00	56-00

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్, (తం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

పెండ్లింద సీజన్‌కు కొత్తగా వచ్చినవి
బనారస్ చీరలు
అందమైన ఆకర్షణీయమైన రంగులు డిజైనులో గలవి
బనారస్ శారీ షో రూమ్
లిబర్టీరోడ్, హిమాయత్‌నగర్, హైదరాబాద్ 29
ఫోన్ 37603
మహమ్మద్ యాకూబ్ అండ్ సన్స్ వారి
దాంతి బనారస్

సంపుటి : 10 సంచిక 201 * సికిందరాబాద్ 25—4—1970 శనివారం * 6 పేజీలు : 12 పైసలు

ప్రజలు అంగీకరిస్తే ఉపరాష్ట్ర ప్రతిపత్తి సూచన సమ్మతమే

తెలంగాణ సమస్యపై ప్రజాసమితి అధ్యక్షుడు చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 24 (పి. టి. ఐ)

ప్రజలలో అధిక సంఖ్యాకులు కనక అంగీకరిస్తే తెలంగాణకు ఉపరాష్ట్ర ప్రతిపత్తి కల్పించాలనే సూచనను ప్రజాసమితి సమ్మతిస్తుందని సమితి అధ్యక్షుడు డాక్టర్ యం. చెన్నారెడ్డి నేడు ఇక్కడ ప్రకటించారు.

నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో మాటాడుతూ ఆయన పైవిధంగా ప్రకటించారు

తెలంగాణా సమస్య పరిష్కారానికి కేంద్రమే ఆ సూచన చేసినదా అనే విషయాన్ని ఖండించడానికి కానీ, ధృవీకరించడానికి కానీ ఆయన నిరాకరించారు

ప్రజాసమితి అధ్యక్షుడు నేడు మూడు కోణాలుగా జరుగుతున్న పంతులవారి నిరాహార దీక్షల కార్యక్రమంలో భాగంగా నేడుఆయిన నిరాహారదీక్షలో పాల్గొన్నారు

తెలంగాణా సమస్య పరిష్కారి విషయంలో ఏదో ఒక అంగీకారానికి రావలసినదిగా సీనియర్ శాసనసభ్యులు, మంత్రులతో పాటు పలువురు ప్రముఖులు అనునిత్యమూ తమవద్దకువచ్చి కోరుతున్నారని ఆయన వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు [illegible] కార్మికమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు కూడా ఆ విధంగా రావచ్చి కోరినవారిలో ఉన్నారు. ముఖ్యమంత్రి ప్రతినిధులుగా తానువచ్చి మాటాడుతున్నట్టుకూడా వారుచెప్పారు. తెలంగాణాకు ఉపరాష్ట్ర ప్రతిపత్తి కల్పనతో పాటు తమసమస్యా పరిష్కారానికి వారు పలుసూచనలు చేసారని ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి వివరించారు

అయితే తాము ప్రతినిధినీ పంపలేదని ముఖ్యమంత్రి ఖండించారు. అందువల్ల బాధ్యతగల పాయకు డెవరైనా సూచి స్తే తాము ఆ ప్రతిపాదనను గణనలోకి తీసుకోగలని ఆయన అన్నారు

ఏదో ఒక విధమైన పరిష్కారి మార్గాన్ని అఖరుకు ఉపరాష్ట్ర ప్రతిపత్తికా అంగీకరింపవలసినదిగా తిరుపతి (చెన్నారెడ్డి)కు నచ్చచెప్పవలసినదని ప్రత్యేక రాష్ట్రవాది, తెలంగాణా విద్యార్థిసంఘటన పక్షాన అయిన శ్రీ టి. ఆంజయ్యకు కార్మిక మంత్రి శ్రీ సంజీవరెడ్డి బహిరంగంగానే కోరారని కూడా చెన్నారెడ్డి చెప్పారు. అయితే తెలంగాణాపట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుకుబట్టి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ఖాయమైనట్టు తెలుస్తున్నదనీ, ఇక ఆ ఏర్పాటు ఎప్పుడా అనేదే తేలవలసి ఉన్నదనీ ఆయన అన్నారు.

నేటి మూడవరోజు ఉద్యమం సందర్భంగా సారంలో మొత్తం పన్నెండుకుపైగా కేంద్రాలలో సుమారు 350 మంది తెలంగాణా ప్రజాసమితి కార్యకర్తలు నిరాహారదీక్ష జరిపారు.

శాసన సభ్యుడూ తెలంగాణా ప్రజాసమితి హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడూ అయిన శ్రీ మాడపాటి రావు, ప్రజాసమితి ఉపాధ్యక్షుడు శ్రీ [illegible] మోహన్ ప్రభృతులు తూటా డాక్టర్ చెన్నారెడ్డితో పాటు నేటి నిరాహారదీక్షలో పాల్గొన్నారు

హైదరాబాద్ జిల్లాలో నిరాహారదీక్ష శిబిరాలను తొలగించడం, కార్మికులపట్ల దురుసుగా ప్రవర్తించడం వంటి చర్యలకు పోలీస్ అధికారులు పాల్పడుతున్నారని శ్రీ మాడపాటి రావు ఖండించారు.

ప్రజలు జరుపుతున్న ప్రజా స్వామిక పోరాటాన్ని నక్సలైట్ ఉద్యమం వంటి ఘోరమైనదిగా ప్రభుత్వం భావిస్తున్నదని చెన్నారెడ్డి విమర్శించినట్టు యు.ఎన్.ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

విద్యార్థుల విషయంలో ప్రజాసమితి పట్టించుకోవడం లేదనే భావం విద్యార్థి వర్గాలలో ఉన్నదనీ, అది సరాసరి లేదని కేసులలో చిక్కుకున్న విద్యార్థుల తరఫున వాదించడానికే న్యాయవాదులను పెట్టాలని ఆయన చెప్పారు. అయితే అరెస్టయిన విద్యార్థులను జామీనుపై విడుదల చేయించడం విషయంలో కొంత ఆలస్యం మవుతున్నది అంతే మాత్రంచేత విద్యార్థుల పంతి పట్టించుకోవడం లేదనడం సరికాదని ఆయన వివరించారు

విద్యార్థులకు క్షేమం లేకుండా చూసే నిమిత్తం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాతే తగు విధంగా నిబంధనలు రచించవలసినదనికూడా ఆయన చెప్పారు.

వరంగల్

కొందరు విద్యార్థులు, విద్యార్థినులతో సహా మొత్తం 61 మంది నేడు వరంగల్‌లో పంతులవారి నిరాహార దీక్షలో పాల్గొన్నారని పి.టి.ఐ. విలేకరి తెలియచేశారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. నరసింగరావు విప్పపాయంతం దక్కన్ క్రానికల్ - ఆంధ్రభూమి ప్రెస్‌లో బాకుంతయారీ విభాగానికి ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

పరీక్షల సమయంలో టీచర్లపై దాడులు

సత్వపరిహారం విషయంలో చర్చించనున్నట్టు కేంద్రమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (పి.టి.ఐ)

పరీక్ష హాళ్ళలోను బయట విద్యార్థులు ఉపాధ్యాయులపైన పరీక్షా నిర్వాహకులపైన దాడులు చేస్తుండటం వల్ల ఉత్పన్నమవుతున్న తీవ్ర సమస్యను తాము రాష్ట్రాల విద్యామంత్రులతో చర్చించనున్నామని. ఇట్టి దాడులలో తీవ్రంగా గాయపడే లేక మరణించే వారికి ఎట్టి సత్వపరిహారాన్ని ఇవ్వాలో ఆలోచిస్తామని నేడు లోక్ సభలో కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు తెలిపారు

ఒక ప్రశ్నవ్యవధి ప్రశ్నపై శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి (ఇండి) డాక్టర్ మహీలా వాయర్ (ప్రతిపక్ష కాంగ్రెస్) జేసిన అనుబంధ ప్రశ్నలకు డాక్టర్ రావు సమాధానమిస్తూ ఉపాధ్యాయులపై ఈవిధంగా దాడులు జరుగుతుండటంవల్ల ఉత్పన్నమయ్యే ప్రమాదాన్ని గురించి పార్లమెంటులోని వివిధపక్షాల వారుకులతో తాను చర్చించనున్నట్లు మన్నారు.

ఉపాధ్యాయులు పరీక్షా నిర్వాహకులపై దాడులు జరగకుండా నివారించడానికి ఆయా ఆందోళనను వ్యక్తం చేసారు. ఇట్టి దౌర్జన్య పద్ధతులు కొనసాగకుండా పార్లమెంటు సభ్యులుకూడా తమ పలుకుబడి వినియోగించాలని డాక్టర్ రావు కోరారు.

పలువురు సభ్యులు విద్యార్థులు జరుపుతున్న దౌర్జన్యాలను పరీక్షలలో కాపీలు కొట్టడానికి అనుసరిస్తున్న పద్ధతులను వివరించారు.

ఆచార్య కృపలానీ (ఇండి) మరికొందరు సభ్యులు ప్రస్తుత పరీక్షా విధానాన్ని తక్షణమే సంస్కరించాలని కోరారు.

తరచుగా జరుగుతున్న దాడులవల్ల అధ్యాపకవర్గం కాలాలకు పడుతున్నదని మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు పరీక్షల నిర్వాహకులకు పోలీస్ రక్షణను ఇస్తున్నాయని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ రావు అన్నారు.

పరీక్షల పర్యవేక్షణ బాధ్యతను

(మిగతా 6వ పేజీలో)

సింథటిక్ డ్రగ్స్ కార్మికుల సమ్మె నేడో రేపో పరిష్కారం

కేంద్రమంత్రి త్రిగుణసేన హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (యుఎన్ఐ)

హైదరాబాద్‌లోని - సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ ఉద్యోగుల సమ్మె విషయం పరిశీలించి ఒకటి రెండు రోజులలో పరిష్కరిస్తామని కేంద్ర రసాయనిక శాఖామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడు హామీ ఇచ్చారు.

అధికారి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నేడు ఈ విషయం తర్వాత వచ్చినప్పుడు ఆయన పైవిధంగా హామీ ఇచ్చారు

తెలంగాణానుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యుల కోర్కెపై ఈవిషయం చర్చ జరిగింది

ప్రభుత్వరంగంలో వెలకొల్పిన సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీలో మూడు వేల మంది కార్మికులు ఉద్యోగులు 45 రోజులుగా ఆరు వేతనాలకై సమ్మె చేస్తున్నారు. తమ్మె ఫలితంగా ఇంతవరకు 70 లక్షలరూపాయలనష్టం వాటిల్లినదని అంచనా వేయబడింది

కార్మికులు రాజీపరిష్కారాన్నికోరుతున్నారనీ, ఈ వివాదాన్ని త్వరగా పరిష్కరించవలసినదిగా కాంగ్రెస్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు పార్లమెంటు ఎదుట నిరాహారదీక్ష చేస్తానని తెలంగాణా నుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. వెంకటస్వామి హెచ్చరించడంతో ప్రధాని ఇందిరా గాంధీకి ఆగ్రహం కలిగింది.

తాను ఇటువంటి బెదరింపులకుగానీ, నిరాహార దీక్షలకుగానీ లొంగేది లేదని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించారు

సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ కార్మిక సంఘానికి శ్రీ వెంకట స్వామి అధ్యక్షులు

సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ సమీపంలోనే ప్రభుత్వరంగంలో వెలకొల్పిన ఫ్యాక్టరీలు మరికొన్ని ఉన్నాయనీ, ఈఫ్యాక్టరీల కార్మికులతో సమానమైన వేతనాలయినా సింథటిక్ డ్రగ్ కార్మికులకు ఇవ్వడం లేదని కార్మికుల న్యాయమైన కోర్కెలను సమర్థించడం మేనేజ్ మెంటు మొండికేసి అవలంబిస్తున్నదని శ్రీ వెంకటస్వామి అన్నారు

దేశంలో ఏ మొత్తంగా కొంతకాలానికంగా 30 రూపాయలయినా పెంచాలనీ కార్మిక సంఘం కోరిందనీ 25 రూపాయలు పెంచడానికి మేనేజ్ మెంటు సిద్ధంగా ఉన్నదనీ ఇటూ అటూ గానీ సమన్యాయంగా 27 రూపాయల 50 పైసలకు గానీ పరిష్కారం తుదకు కుదురుతుందని శ్రీ వెంకటస్వామి అన్నారు.

తెలంగాణాలో ఉన్నంతకాలం ఈపరిశ్రమలోని కార్మికులకు అన్యాయం జరుగడం భావ్యంకాదని శ్రీ జి ఎస్. మేల్కోటే అన్నారు.

కేంద్రకార్మికశాఖ సహాయ మంత్రి శ్రీ భగత్ జా ఆజాద్ జోక్యంచేసుకొని కార్మికులకోర్కె న్యాయమైనదే కాబట్టి మేనేజ్ మెంటు అంగీకరించడం అవసరమని అన్నారు

టర్కీలో తిరిగి భూకంపం

ఇస్తాంబుల్, ఏప్రిల్ 24 (పి.టి.ఐ)

టర్కీ పశ్చిమ ప్రాంతంలో నిన్న తిరిగి భూమి కంపించింది.

ఈ భూకంపంలో ప్రాణనష్టం జరిగిన వివరాలు తెలియలేదు. అయితే 43 మందికి గాయాలు తగిలాయి.

గత మార్చి నెలలో గెడ్డే ప్రాంతంలో తీవ్రంగా భూమి కంపించింది. ఇప్పుడు గెడ్డే [illegible] ప్రాంతంలో [illegible] భూకంపంతో [illegible] వందలకు పైగా ప్రజలు, మూడు మసీదులు ధ్వంసమయ్యాయి

5 వేల మంది నివసించే పెలెక్ డే గ్రామం తీవ్రనష్టానికి గురయినట్లు అధికారులు తెలియజేశారు. ఈ గ్రామం డెమిర్సీకి ఆగ్నేయంగా ఉన్నది.

జ్యోతిబాసు హత్యాప్రయత్నం కేసులో ఐదుగురి అరెస్టు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (పి.టి.ఐ)

హౌరా రైల్వేస్టేషన్‌లో బెంగాల్ మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసుపై తుపాకి కాల్పులు జరిపి ఆయనను హత్య చేయడానికి యత్నించిన కేసులో అనుమానంపై ఇంతవరకు ఐదుగురిని అరెస్టు చేసారని కేంద్ర హోంమంత్రి చవాన్ నేడు లోక్ సభలో శ్రీ వై. ఎస్. ఖుష్వా అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

జ్యోతిబాసు కారును ఆపిన ప్రదర్శకులపై బాష్పవాయు ప్రయోగం

కలకత్తా, ఏప్రిల్ 24 (పి.టి.ఐ)

హౌరాలోని బాగ్నాన్ నివాసానికి సమీపంలో కొందరు ప్రదర్శనా మార్చ్‌ను నాయకుడు శ్రీ జ్యోతిబాసు కారును అటకాయించిన కొందరు ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు రెండు రౌండ్లు బాష్పవాయి గోళాలు ప్రయోగించారు.

నాల్గవ ప్రణాళిక ముసాయిదా మార్పు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (పి.టి.ఐ)

జాతీయ అభివృద్ధి మండలి ఆమోదించిన పెట్టుబడి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని నాలుగవ ప్రణాళిక ముసాయిదా ఆధ్యాయాలను [illegible] తయారు చేయడం [illegible] నిమిత్తమై ఉన్నది

1969-70 వ సంవత్సరంలో ప్రణాళిక సంఘ ప్రధాన కార్యకలాపాలకు సంబంధించిన నివేదికలో పైవిషయాలు తెలియజేశారు. ఆ నివేదికను నేడు పార్లమెంటుకు సమర్పించారు.

పేకమిషన్ సిఫారసుల ఆధారంగా తాత్కాలికసహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (పి.టి.ఐ)

కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తాత్కాలిక సహాయం మంజూరు సమస్యపట్ల కేంద్ర ప్రభుత్వానికి హానుభూతి కలదనీ, పే కమిషన్ సూచించిన పద్ధతిలో మాత్రమే ఈ సమస్యపట్ల వ్యవహరించాలని ప్రభుత్వం భావిస్తున్నదనీ లోక్ సభలో నేడు ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ పి. పేకీ వివరించారు.

శ్రీ ఎస్.ఎమ్. లెర్జీ మాతల పే కమిషన్ గురించి ప్రస్తావన తెచ్చినమీదట సభ్యులు ఈసమస్యపైతమ అభిప్రాయాలను వ్యక్తపరిచడానికి సభాధ్యక్షులు కొంతవ్యవధి ఇచ్చారు

చర్చలో పాల్గొన్న సభ్యులు కమిషన్‌లో కార్మిక ప్రతినిధి లేకపోవడం పట్ల నైరాశ్యాన్ని వ్యక్తపరిచారు. కమిషన్ నివేదికను సమర్పించడానికి గడువు విధించలేదని మరికొందరు విమర్శించారు.

శ్రీ పేకీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తాత్కాలిక సహాయం మంజూరు సమస్యపట్ల కేంద్ర ప్రభుత్వానికి హానుభూతి కలదనీ, పే కమిషన్ సూచించిన పద్ధతిలో మాత్రమే ఈ సమస్యపట్ల వ్యవహరించాలని ప్రభుత్వం భావిస్తున్నదనీ లోక్ సభలో నేడు ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ పి. పేకీ వివరించారు.

ఐ.సి.ఎస్. ఉద్యోగుల ప్రత్యేక సౌకర్యాల తొలగింపు బిల్లు

ఈనెల 28వ తేదీన లోక్‌సభ పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (పి.టి.ఐ)

ఐ.సి.ఎస్. అధికారులకు కల ప్రత్యేక సహాయాలను తొలగించడానికి గాను ప్రతిపాదించిన ప్రైవేట్ బిల్లును ఈనెల 28వ తేదీన ప్రభుత్వ వ్యవహారాలకు కేటాయించిన వ్యవధిలో లోక్ సభ పరిశీలిస్తుంది.

ప్రాదేశిక హక్కులకు సంబంధించిన వాఛ్ పాయ్ బిల్లు కలిసే ఈ బిల్లు విషయంలోకూడా వ్యవహరించడానికి న్యాయశాఖ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ అంగీకరించారు.

బస్సును దగ్ధం చేసిన నేరంపై వికారాబాద్ వద ఏడుగురి అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 24

వికారాబాదు వద బస్సును తగులబెట్టిన సంఘటనకు సంబంధించి ఏడుగురు తెలంగాణా ఆందోళన కారులను అరెస్టు చేసినట్టు పోలీసు వర్గాల ద్వారా తెలుస్తున్నది.

అపోలో వైఫల్యానికి కారణం చిన్నసైజు పరికరమని వివరణ

వాషింగ్టన్, ఏప్రిల్ 24 (యు పి ఐ)

అపోలో-13" వైఫల్యానికి కారణం ఒక చిన్నపరికరమని ఇంతవరకు జరిపిన పరీక్షలు పరిశీలించి నిర్ధారించినట్టు "నాసా" అధిపతి తెలియజేశారు.

ఈ నెల 11వ తేదీన ప్రయోగించిన ఎట్టి జ్వాలం లేకుండా నిర్వహించవచ్చునని. ఈ చిన్నపరికరాన్ని సులభంగా అమర్చి నట్టు అయిన వివరించారు.

చాంగ్‌కై షేక్ కుమారుని హత్యకు విఫలప్రయత్నం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (ఎ ఎఫ్ పి)

తైవాన్ అధ్యక్షుడు చాంగ్ కై షేక్ కుమారుడూ, ఉపప్రధాని అయిన చాంగ్ చింగ్ కువోపై నేడు ఇక్కడ ఎవరో కాల్పులు జరిపారు

చాంగ్ చింగ్ కువో తీవ్రంగా గాయపడలేదు.

తైవాన్ నుండి వచ్చిన ఇద్దరు పైలట్లు ఈనేరానికి పాల్పడినట్టు పోలీసు వర్గాల ద్వారా తెలుస్తున్నది.

హిందుస్తాన్ నౌకా నిర్మాణ కర్మాగారం విస్తరణకు పథకం

హైదరాబాదు, ఏప్రిల్ 24 (యు. ఎన్ ఐ.)

రూ. 7 కోట్ల 60 లక్షల వ్యయంతో విశాఖపట్టణంలోని హిందుస్తాన్ నౌకా నిర్మాణ కర్మాగారాన్ని పరిమాణం పరంగా అభివృద్ధిపరచే పథకం ఒకదానిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది

ఈ పథకంలో భాగంగా అదనంగా 20 లక్షల వ్యయంతో నౌకా నిర్మాణ విభాగాన్ని, దాని అనుబంధ శిక్షణ కేంద్రాన్ని విస్తరించుతారు.

వాల్టన్ పరిధిలో ప్రణాళిక కాలంలో ఈ నౌకా నిర్మాణ కర్మాగారంలో 21 భారీ నౌకలను నిర్మించుతారు. ఈ భారీ నౌకలు కాక విశాఖపట్టణం పోర్టు ట్రస్టుకు [illegible] గ్రాబ్ డ్రెడర్లు [illegible] మరియు నిర్మితమవుతున్నాయి. ఈ కర్మాగారం నిర్మించుకుంటుంది.

ప్రస్తుతం ఈ షిప్ యార్డులో పాలుకు మూడు నౌకలను నిర్మిస్తున్నారు. వాల్టన్ పరిధిలో పూర్తి అయ్యే నౌకలకు పాలిగా ఆరు నౌకలను ప్రతి దీనిలో తయారవుతాయి. నౌకల నిర్మాణం పూర్తితోపాటు భారీ నౌకలు మరమ్మతులు కూడా దీనిలో చేయగలుగుతారు.

1941లో ఈ నౌకా నిర్మాణ కర్మాగారాన్ని ఏర్పాటు చేసినప్పటినుండి ఇప్పటి వరకు 52 నౌకలకు నిర్మాణం దీనిని నిర్మించారు మరో మూడు నౌకల నిర్మాణం పూర్తి కావస్తున్నది. మరో ఐదు నిర్మాణపు తొలి దశలో ఉన్నది.

కొద్ది నెలలలో నౌకలోకి 8 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కొత్త డ్రైడాక్ తయారవుతుంది. ముమ్మందు అన్నిశాఖల పెద్ద, చిన్న నౌకల మరమ్మతులు ఇక్కడ సాధ్యమవుతుంది.

హిందుస్తాన్ నౌకా నిర్మాణ కర్మాగారానికి భారతీయ షిప్పింగ్ కార్పొరేషన్ ప్రధానమైన తాదారు 1861 నుండి ఇదివరకు నిర్మించిన 21 నౌకలలో 18 నౌకలను ఇక్కడ కొన్నది

ఈ నౌకా నిర్మాణ సంస్థ నౌకాదళానికి సిబ్బందికి శిక్షణ ఇచ్చే డిపోకు నౌకలను తయారు చేస్తున్నది.

కాంబోడియాలో కీలక పట్టణం గెరిల్లాల కైవసం

బాంకాక్, ఏప్రిల్ 24 (రాయిటర్)

కీలక రాష్ట్రమైన టోనియో రాష్ట్రం పరిధిలోని పట్టణమైన అంగ్ లువ్‌ను పట్టణాన్ని "కమ్యూనిస్ట్ గెరిల్లాలు" ఆదివారాలు సోమవారాలు కమ్యూనిస్టు బలాలు నిన్న దాడిజరిపి ఆక్రమించాయి

కాంబోడియా రాజధానికి నాలుగు కిలోమీటర్ల దక్షిణంగా 40 మైళ్ళ దూరంలో ఈపట్టణం ఉన్నది.

బెంగాల్‌లో త్వరలో మరో కాంగ్రెస్ పార్టీ అవతరణ

కలకత్తా, ఏప్రిల్ 24 (యు.ఎన్.ఐ)

పశ్చిమ బెంగాల్ లో మరో కాంగ్రెస్ పార్టీ అవతరించనున్నది.

మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీతో రహస్య సంబంధాలు పెట్టుకున్నారనే ఆరోపణపై బంగా కాంగ్రెస్ నుండి బహిష్కృతుడైన పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ సుకుమార్ రాయ్ నాయకత్వాన వచ్చే వారాలలో విప్లవ బంగ్లా కాంగ్రెస్ అనే పార్టీ ఏర్పడనున్నది.

మార్క్సిస్ట్ పార్టీ నాయకత్వాన వ్యాపించిన ఏర్పాటును తమ పార్టీ యుత్తిస్తుందని శ్రీ సుకుమార్ రాయ్ చెప్పారు.

కొన్ని జిల్లాలలో ఇప్పటికే సశస్త్ర సంఘాలు ఏర్పడినట్టు ఆయన చెప్పారు.

"ఆంధ్రభూమి", "దక్కన్ క్రానికల్" పత్రికల ప్రెస్‌లో బ్లాకులవిభాగానికి ప్రారంభోత్సవం

ఉభయ పత్రికల అభివృద్ధికై జె. వి. శుభాకాంక్షలు

(ఆంధ్రభూమి పత్రికవిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24

అత్యాధునిక రూపాయల వ్యయంతో దక్కన్ క్రానికల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బ్లాకుల తయారీ విభాగానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడు ప్రారంభోత్సవం చేశారు.

క్రానికల్ సంస్థ గత 34 సంవత్సరాలలో క్రమానుగతంగా సాధిస్తున్న అభివృద్ధిని ఆయన ప్రశంసించారు.

క్రానికల్, ఆంధ్రభూమి పత్రికా యజమానుల నిరంతర కార్యదీక్ష వీరిని అభివృద్ధి పథాలన్నిటిపట్టుదల రూపాయలు 15 లక్షల విలువచేసే మరో రోటరీ యూనిట్ కొలకొల్ప సంకల్పించడం జిల్లాలకు పత్రికలను తీసుకొని వెళ్ళడానికి స్వయంగా మోటార్ శకటాన్ని కేటాయించడం ఏర్పాటు చేయడం వంటి పనులు ఈపత్రికలను త్వరలో అభివృద్ధి శిఖరాలను అందుకొనేలా చేయగలవన్న విశ్వాసాన్ని ఉపముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

అభివృద్ధి చెందుతున్న దేశ ఆర్థిక వ్యవస్థలో వార్తాపత్రికలు నిర్వహించుతున్న మౌలికమైన పాత్రను వివరిస్తూ క్రానికల్ ఆంధ్రభూమి ప్రజాళి మాన్ని ఇంకా మారిగొనాలని ఆయన కాంక్షించారు.

క్రానికల్, భూమి రాష్ట్రమాయిదిన పత్రికలుగా అభివృద్ధి చెందాలని, రాష్ట్రంలోని అన్నిప్రాంతాలకు చేరాలని పూర్వ హైదరాబాద్ సంస్థానంలోని భాగాలుగా ఉన్న కర్నాటక, మహారాష్ట్రాలలో కూడా ఈ పత్రికలు అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా ముందుకు వెళ్ళాలన్నారు.

ఆంధ్రభూమి సంపాదకులు శ్రీ గోరాశాస్త్రి ప్రసంగిస్తూ బాక్ ఆఫీస్ విభాగం ఏర్పాటు క్రానికల్ ఆంధ్రభూమి పత్రికలకు ముఖ్యంగా పత్రికా ప్రపంచానికి ఆదర్శప్రాయమైనదని వివరించారు. క్రానికల్ ఆంధ్రభూమి ఏర్పాటు అంటే పెట్టుకొనకుండా నిష్పాక్షికంగా వార్తలను ప్రజలకు అందించుచున్నాయన్నారు.

జనరల్ మేనేజర్ శ్రీ కె. ఆర్. విష్ణు క్రానికల్ ఆంధ్రభూమి పత్రికలు చేస్తున్న సేవను ఉపముఖ్యమంత్రి అనేక పరోక్ష సహకారాలను ఈ పత్రికల యాజమాన్యానికి అందించుతుందని పత్రికలు ప్రస్తావించారు. బాక్ ఆఫీసారీ విభాగాన్ని నెలకొల్పడం వల్ల ఈ పత్రికలు అభివృద్ధి పథంలో దూసుకు పోయేందుకు వీలవుతుందన్నారు.

(మిగతా 6వ పేజీలో)

ఐ.ఎ.ఎస్. అధికారుల ప్రత్యేక సౌకర్యాల తొలగింపు బిల్లు

ఈనెల 28వ తేదీన లోక్‌సభ పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (పి.టి.ఐ)

ఐ.సి.ఎస్. అధికారులకు కల ప్రత్యేక సహాయాలను తొలగించడానికి గాను ప్రతిపాదించిన ప్రైవేట్ బిల్లును ఈనెల 28వ తేదీన ప్రభుత్వ వ్యవహారాలకు కేటాయించిన వ్యవధిలో లోక్ సభ పరిశీలిస్తుంది.

ప్రాదేశిక హక్కులకు సంబంధించిన వాఛ్ పాయ్ బిల్లుతో కలిసే ఈ బిల్లు విషయంలోకూడా వ్యవహరించడానికి న్యాయశాఖ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ అంగీకరించారు.

పంచాంగం

శనివారం, ఏప్రిల్ 25

స్వస్తిశ్రీ చాంద్రమాన సాధారణనామ సంవత్సర దక్షిణాయణ వసంత ఋతౌ చైత్ర మాసే కృష్ణ పక్షే తిథి పాడ్యమి సాయంత్రం గం 5-38 ని॥ వరకు తదుపరి పంచమి శ్రేష్ఠ సాయంత్రం గం 6-38 ని॥ వరకు తత్పశ్చాత్ మూల నక్షత్రం రాత్రి గం. 2-17 ని॥ వరకు తదుపరి గం. 3-48 ని॥ వరకు

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము. ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీలకు లేవకూ క్రిడారంగ సంబంధ విషయములకూ, గృహప్రతిష్ఠలందు మార్పులకూ వ్యాపార సంబంధ విషయములకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారోపయోగులకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీలకు లేవకూ, బహిరంగ సభలకూ శుభము కాదు.

వ్యాపారరంగం:- కొండెబంగారములు, యథా శక్తి లాభముగా నుండును మూసెలు, మూసెగింజలు, ప్రత్తిజనప కారి స్టాకులు పెట్టి ఇరి తిరుగుట.

ఆంధ్రభూమి

శనివారం, 25 ఏప్రిల్ 1970

పద్మానది-మెకాంగ్ నది

అనుదినమూ ఒకే సమస్య తీవ్రమవుతూ ఏకతాన మోదిపోటు రాపాడించడం అందరికీ విసుగు దలగా ఉంటుంది:- బాగా తప్పదు:- సమస్య మూడబోకే భీకరంగా పరిణమించింది:- మనం దూరంగా ఉన్నామనుక, ఎటువంటి సంబంధమూ లేదని భావించడం ప్రమాదకర ఆలోచన వరళి, శరీరంలో ఒక భాగం,- ఎంత చిన్న దైనాసరే రుగ్మతకు లొంగిపోతే, క్రమంగా శరీరమంతా బాధపడుతుంది;- దేశం కూడా అంతే

పశ్చిమ బెంగాల్‌లో అరాచకం తాండవిస్తున్నది:- అదిలేదు,- అంతులేదు;- దేశంలో తక్కిన ప్రాంతాల జనాభాకి విసుగు జనించింది:- "నిత్యం చచ్చేవారికి ఏడ్చేవారెవరు ?" అనే సామెతవలె. కుతూహలంకూడా కరిగిపోతున్నది,- ఒకవేళ బాధపడినా, ఉద్వేగం తెప్పుకున్నా జేసేది,- చేయగలిగినది, ఏముంది ?- ప్రజలు నిస్సహాయులు.

అంతవరకూ విజం;- కాని, బెంగాల్ దీనికి ప్రాంతీయ వ్యవహారంకాదు;- నిన్నటి హింసా అది జాతీయ సమస్య.

తక్కిన ప్రాంతాల వారందరూ మేలుకోవాలి;- నేటి బెంగాల్ ప్రభుత్వం మందగొడితనాన్ని హుటుగా అభిశంసించాలి;- కేంద్రం అనుసరిస్తున్న బాధ్యతారహిత విధానాన్ని తీవ్రంగా విరసించాలి

కేంద్రానికి ఆధికారాలోని రాష్ట్రీయ దేశంలో పేదల హక్కుల పరిరక్షణ ఎక్కువ ముఖ్యం;- కంబోడియా ప్రజల ఆక్రందనలకు మన పాలకులు చలించిపోతారు;- ఒకటే హడావుడి;- అగ్ర రాజ్యాలకు లేఖల బట్వాడా;- మెకాంగ్ నది ప్రవాహంలో వందలాది విరతప్రాణులు తరలిపోతున్నవని వికల మనస్కులవుతున్నారు.

మనందరపై నివసించే వారందరూ కలిసి ఒక కుటుంబం;- అలా భావించి స్పందించడం మానవత్వానికి చిహ్నం.

అతే, మనందర కుటుంబంలో బెంగాల్ దీనజనావళికూడా ఉన్నారా,- లేరా ?- వారు మన దేశీయులవునా కాదా ?

కేంద్రప్రభుత్వానికి, అంతులేని వహనం;- బెంగాల్‌లో ప్రెసిడెంటు పరిపాలన ఏర్పడి ఒక నెల దాటింది;- "సమస్యను విస్మరించలేదు;- పరిణామాలను జాగరూకతగా గమనిస్తున్నాము;-" అంటుంది కేంద్రం;- కనపించుతున్నదేమిటి ?- మహారు రెండున్నర జాలాలమంది పక్షలైటులు దారుణ హింసాకాండను అనుదినం యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు;- అమాయకులపైన దాడిచేస్తున్నారు;- విద్యాలయాలను ధ్వంసం చేయడానికి బాంబుల సహాయంతో భీకర కార్యక్రమం కొనసాగుతున్నది,

నివారించే బలం పోలీసులకు సహజంగా ఉండాలి;- ఎందుకోగాని వారిలో కొరవ లోపం ఉంది;- కారణం తెలియదు;- గవర్నర్ ధావన్ గారూ, కేంద్ర హోమ్‌మంత్రీ, వివరించాలి;- కాత్యయాయత పదవులను నిర్వహించే మహనీయులు దేశంపట్ల తమ విధులను విస్మరించరాదు

రాష్ట్రపతికి ప్రతినిధిగా శ్రీ ధావన్‌గారు బెంగాల్ రాష్ట్రాన్ని పరిపాలించాలి;- ప్రభుత్వ నిర్వహణలో ఆయనకు తోడ్పడి, యంత్రాంగాన్ని నడిపించడానికి ఐదుగురు సలహా దారులను నియమించారు;- అటు అరాచకం పెచ్చుమీరి జనం ఆక్రోశిస్తూంటే, ఇటు సలహాదారులకు పరిధులూ శాఖల నిర్దేశన తతంగం వివాదంలో పడింది.

కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావాలి;- పక్షలైటుల అణచివేతకు ప్రత్యేక కారణం అవసరమని అంతకాలం గడిచిన తరువాత అమానుష హింసాకాండలు అసంఖ్యాకముగా జరిగిన అనంతరం, కేంద్రానికి ఒక ఆలోచన మెరిసింది;- సంవత్సర్షం కితం- కనీసం- రావలసిన ఆలోచన;- చక్కచక్కగ కదిలి, కారణాన్ని ప్రకటించి, కనివచర్యలను తీసుకుంటే. హింసాకాండ చాలావరకూ అణగారేది; సంవత్సరం కితం కాంగ్రెస్ పార్టీలో చీలిక రాలేదు;- ఇతర పార్టీలవారిని సవమ్నలను చేసుకోవలసిన అగత్యం ఆయనకు లేదు

శాంతి భద్రతలు రాష్ట్ర ప్రభుత్వాల అధికార పరిధికి చెందినవనే అంశం ఉందిగాని, అసాధారణ పరిస్థితులలో కేంద్రం తన బాధ్యతను, విధ్యుక్త ధర్మాన్ని, త్యాగంచేసి కేవలం ప్రేక్షకునివలె కూర్చోవాలనేది రాజ్యాంగ రచయితల భావం కాదు

బెంగాల్ విషయంలో కేంద్రం అదే పొరపాటు చేసింది;- పోనీ, ఇవాళైనా కదలిక వచ్చిందా ? ప్రత్యేక కారణంగురించి పరిశీలన జరుగుతున్నది

గవర్నర్ ధావన్‌గారు దేశక్షేమమే విరీక్షిస్తున్నారనే అభిప్రాయాన్ని దేశంలో అందరికీ కలిగించారు;- మొహమాటపడుతున్నారు;- కేంద్రం ఇంకా పరిశీలన, అవలోకన,- పోవాలన దాటలేదు

బెంగాల్ జనావళికి శాంతి భద్రతలు అక్కరలేదని భావించడం మానవ స్వభావానికి వ్యతిరేకం;- 1943 మంది ఎవలేని బాధ లనుభవిస్తూ, అంతూ దరీ కనబడని విషాద పొరలలో జీవిస్తున్నారు;- వారి హృదయాలు మొరలు పెడుతున్నాయి. అంతరాంతరాలలో ఒంటరితనాన్ని భరించలేక, సంఘంపైన, అమానవీయ విలువల మీద, విశ్వాసాన్ని విడనాడారు

పైకాలజీ తెలియని రాజకీయ నాయకులు;- శాంతిలేని సమాజం;- ఆలంబనలేని జీవనం.

పురాణవ్యాధికి చికిత్స జరగాలి;- మొదటి అవసరం శాంతి భద్రతలు నిండుగా ఉన్న సమాజం; ప్రచండవాదుల అణచివేత.

కేంద్రప్రభుత్వం ప్రమాదకర విధానాన్ని అనుసరించి దేశానికి హాని కలిగిస్తున్నది;- ధావన్‌గారు తన గురుతర బాధ్యతలను నిర్వహించడంలో విఫలమవుతున్నారు;- ఆయనకు ఏవైనా యిబ్బందులుంటే కేంద్రానికి తెలియజేయడం అవసరం;- అదనపు సహాయం కావాలంటే కేంద్రం అందించాలి;- అంతేగాని, జాప్యం పనికిరాదు;- ప్రెసిడెంటు పరిపాలనను కాలక్షేప ప్రభుత్వంగా, కేంద్రంగాని, గవర్నరుగాని భావించరాదు;- ఉభయులకూ యిది అగ్ని పరీక్ష

ఇవాళ బెంగాల్;- రేపు మరొక రాష్ట్రం;- పక్షలైటులను సత్వరం అణచివేయకపోతే, దేశ పరిపాలకులు పశ్చాత్తాపం చెందే సమయం ముమ్మందు వస్తుంది

దేశంలోని శాంతిప్రియులు, ప్రజాస్వామ్య వరళి జీవనవిధానాన్ని అభిమానించేవారు, మేలుకోవాలి;- కేంద్ర ప్రభుత్వాన్ని, గవర్నర్ ధావన్‌గారిని హెచ్చరించాలి;- దురాక్రమణ దారులను భూములందు వెడలగొడితే, రుధిరపాతం జరుగుతుందని శ్రీ జ్యోతిబసు ప్రకటించారు;- హింసా చర్యలను అంత బహిరంగముగా ప్రోత్సహిస్తున్న వారిని ప్రభుత్వం ఏమీ అనదు;- గాంధీజీ స్మృతిని అవమానించిన వారిని మాత్రం చూడనట్లు ఊరుకుంటుంది.

మెకాంగ్ నదీతీరాన శాంతి గురించి ఆందోళన చెందడం అవసరమేగాని, ఇక్కడ మన పద్మానదీ తీరమూ, కావేరీనదీ తీరమూ, ప్రశాంతంగా ఉండడానికి కలిసి చర్యలు తీసుకుని విజయాన్ని పొందించడం మన పాలకుల ప్రాథమిక కర్తవ్యం;- ఇంత గెలిచి రచ్చ గెలవాలి.

మే23ననగరంలో నేపాలీనెట్ వినోద కార్యక్రమాలు

హైదరాబాదు, ఏప్రిల్ 24

పేదసేవాలీ బాలల సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు నిధులు పరుచూర్చడానికి రాష్ట్ర గుర్జాల సంఘం ఏర్పాటు చేసిన నెల 23న నగరంలో నేపాలీ నైట్ పేరిట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నది.

గుర్జాల సంఘం తరపున ఒక ప్రతినిధివర్గం ఇటీవల ఇక్కడనుండి బొంబాయికి వెళ్ళి ప్రముఖ వ్యాపారి శాస్త్రిగారి ప్రముఖులకు శ్రీమతి సీతారాదేవిని కలుసుకొని నేపాలీనైట్ కార్యక్రమాల గురించి వివరించి ఈ సందర్భంలో స్వంతి నృత్యబృందాలలో సంగీత నృత్యప్రదర్శనాలు ఇవ్వవలసిందని ఆమెను కోరిందానికి ఆమె అంగీకరించినట్లు తెలుస్తున్నది బొంబాయి వెళ్ళిన ఈ ప్రతినిధివర్గానికి పట్టు అధ్యక్షుడు ప్రొఫెసర్ పి ఎ ఆదమ్‌కాయితత్వం వహించారు దీనిలో శ్రీయుతులు సుజన్ బహదూర్ ఎస్. ఎ బసీత్ కుమారి మంజు, మోతీలాల్ నేపాలీ తదితరులు కలరు ప్రతినిధివర్గ సభ్యులు బొంబాయిలోని ప్రముఖ సినీ కళాకారులను అనుకొని నేపాలీ నైట్ కార్యక్రమాలలో పాల్గొనవలసిందని కోరారు.

'రాష్ట్రప్రభుత్వాలను కూలద్రోయడంపైనే అపరిమితమైన శ్రద్ధ'

కమ్యూనిస్టులను కూడా విస్మరిస్తున్న కేంద్రంపై ప్రతిపక్ష కాంగ్రెస్ విమర్శ

న్యూఢిల్లీ ఏప్రిల్ 24 (యు ఎన్ ఐ)

తమ అదుపులకు మడుగులా తలొగ్గని రాష్ట్ర ప్రభుత్వాలను వివిధ పద్ధతుల ద్వారా కూలద్రోయడానికి ప్రయత్నిస్తున్నందుకు, దేశంలోని అనేక ప్రాంతాలలో కమ్యూనిస్టు హింసాకాండలను అరికట్టడంలో విఫలమౌతున్నందుకు అధికారిక కాంగ్రెసును ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యవర్గం నిన్న తీవ్రంగా విమర్శించింది.

రాజకీయ పరిస్థితిమీద కార్యవర్గం ఆమోదించిన ఒక సుదీర్ఘ తీర్మానంలో అధికారపార్టీ అనుసరిస్తున్న విధానాల వల్ల ఎత్తుడలవల్ల దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ రక్షణకూ అర్థిక సుస్థిరతకూ భంగం వాటిల్లుతున్నదని ప్రతిపక్ష కాంగ్రెసు అభిప్రాయపడింది

దేశంలోని జాతీయ ప్రజాస్వామిక పక్షాలన్నీ, తమతమ అభిప్రాయ భేదాలను తుడిచివేసుకుని, ప్రమాదంలో చిక్కుకున్న ప్రజాస్వామిక మౌలిక రూపాన్ని పరిక్షించడానికై ఏకమై స్థిరంగా కృషిచెయ్యాలని కార్యవర్గం అభ్యర్థించింది

మందేశం అంతరంగిక వ్యవహారాలలో విదేశీజోక్యం విరిహిస్తున్న పాత్రపట, విదేశీ శక్తుల జోక్యంపట జాగరూకత వహించాలని దేశప్రజానీకాన్ని కార్యవర్గం హెచ్చరించింది

ఈ సందర్భంలో పంజాబ్‌పైపుకేసిన తీర్పాతో పార్టీవర్గాలు విచారించాయి

పంజాబ్, ఒరిస్సా, గుజరాత్, మైసూరు రాష్ట్రాలలోని రాష్ట్రప్రభుత్వాలను పడగొట్టడానికై కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతున్నదని కార్యవర్గం ఆరోపించింది. ఇందులోనూ పెద్దమొత్తాలలో డబ్బు బయటపెట్టి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం, కంపెనీల విరాళాలపై నిషేధం ఉన్నప్పటికీ పారిశ్రామిక లైసెన్సింగు విధానాన్ని ఆసరాగానుకుని పెద పెద వ్యాపారులనుండి దొంగ విరాళాలు వసూలు చెయ్యడం జరుగుతున్నదని కూడా తీర్మానంలో ఆరోపించారు

రాష్ట్ర ప్రభుత్వాలను కూలగొట్టే కార్యక్రమంలో నిమగ్నమై ఉండి కేంద్రప్రభుత్వం దేశంలో అనేక ప్రాంతాలలో జరుగుతున్న తీవ్రవాద కమ్యూనిస్టు హింసా చర్యలను అరికట్టడంలో విఫలమైంది తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి నిరంకుశాల సిద్ధాంతాలను ప్రచారం చేస్తున్నది. హింసాచర్యలకు మూలకారణం సాంఘిక అర్థిక అసంతృప్తి అన్న సిద్ధాంతం అలాంటిదే అని తీర్మానంలో వివరించారు.

రాష్ట్రపతిపాలన విధించిన తర్వాత తమ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిలో ఎలాంటిమార్పు జరుగలేదని పశ్చిమ బెంగాలు గవర్నరు పరిస్థితి శ్రద్ధగా, ఇష్టదలతో ఎదుర్కోవడానికి బదులు పరిహాసలాడుతూ, తిరిగి చోట్ల మార్కు సలహాలు సమిహితంగా వున్న వర్గాలతో రాజీలకు తలపడుతున్నారని డాక్టర్ గందర్ ఆరోపించారు

పశ్చిలలు, తిరిగి తీవ్రవాదపక్షాల కార్యకలాపాలవల్ల ప్రజలప్రాణాలకూ, ఆస్తులకూ ఏర్పడిన ప్రమాద పరిస్థితి మైసూరు గవర్నరు బాయకుడు డాక్టర్ బాగప్ప అల్వాకూడా వివరించారు కేంద్ర ప్రభుత్వం ఉక్కుహస్తంతో వీటిని అణచాలని ఆయన సూచించారు.

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల అధ్యాయాన్ని సవరించే హక్కును పార్లమెంటుకు తిరిగి ప్రసాదించే చెయ్యాలని ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ నాథ్ పాయ్ ప్రవేశపెట్టిన బిలుమీద కార్యవర్గం అసంతృప్తి వ్యక్తం జరిగింది.

ఈ దుర్భరపట్ల పార్టీ సభ్యులకు అధికమైన ఆసక్తి లేదని పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీ సాదిక్ అలీ, శ్రీ ఎస్. డి మిశ్రా అన్నారు.

ఈ సమస్యపై జరిగిన చర్చలో ప్రధాన పాత్ర వహించిన డాక్టర్ అల్వా ప్రసంగిస్తూ సుప్రీంకోర్టు వారు కొలత బాధ కేసులో ఇచ్చిన తీర్పును బట్టి మౌలిక తీర్పును మెటల్ బాక్స్ కేసులో ఇచ్చివున్నారనీ, అదేవిధంగా బ్యాంకుల జాతీయకరణం కేసులోకూడా ప్రజాసంపదలకు ఆస్తులను వ్యాధీనం చేయకుండే పార్లమెంటు హక్కును సుప్రీంకోర్టు దృఢపరిచిందనీ అన్నారు.

ప్రాథమిక హక్కుల అధ్యాయంలో ఉండి ఆ నిహక్కును మార్చడానికి వీలుగా చేసి, నాథ్ పాయ్ బిల్లును పరిశీలించడం తప్పనీ, తమకు ఇష్టంగాలేని రాష్ట్ర ప్రభుత్వాలను బిల్లిన్న పద్ధతుల్లో అణచడానికి కేంద్రం ప్రయత్నిస్తున్నదనీ ఆరోపించారు

1402 03 12 13 15 16 18 20 29 30 32 36 38 40 41 44 45 49 52 53 55 57 58 62 64 65 66 69 70 71 74 76 78 80 82 84 85 87 90 95 98

1504 08 11 13 14 15 18 21 to 25 27 to 33 35 to 39 42 43 46 to 52 54 to 58 60 62 to 78 80 81 83 84 86 91 92 97

1602 to 05 09 10 14 17 18 26 27 28 33 38 39 43 to 49 52 54 to 58 63 65 66 68 69 70 73 75 80 81 82 85 91 92 99

1701 to 08 11 to 15 17 19 24 25 28 30 33 34 35 37 38 42 48 49 50 54 56 to 59 63 66 69 71 76 79 80 81 91 92 95 96.

1800 01 02 09 15 16 18 19 20 22 25 26 27 29 31 32 33 35 36 37 39 to 42 46 50 51 53 55 57 63 66 to 69 75 76 78 79 80 82 84 88 89 90 91 93 94 98

1900 01 03 04 06 09 10 11 13 14 17 22 23 27 to 30 32 33 34 36 37 39 40 42 to 45 48 51 52 58 68 70 71 72 75 to 79 81 85 to 88 90 91 92 96 to 99

2000 03 07 09 13 15 to 20 23 to 27 31 34 39 45 50 53 55 59 to 62 67 to 71 74 75 76 78 79 80 81 83 84 87 89 90 92 93 94 96 to 99

2101 03 to 12 15 17 20 21 25 to 28 30 32 34 37 48 49 50 55 56 60 63 64 65

2203 10 13 15 16 17 19 21 22 28 to 33 36 to 44 54 57 58 59 65 68 70 72 73 75 78 88 90 91 94 95 96 98

2300 to 03 06 07 12 15 19 21 22 23 26 27 28 31 34 35 36 38 39 40 44 45 47 50 52 56 57 58 61 63 76 to 79 83 87 to 90 97

2400 01 03 04 05 07 09 23 28 to 35 38 to 47 50 51 55 58 60 to 66 70 to 80 82 87 to 99

2500 to 17 19 20 21 23 24 25 29 to 34 36 38 39 41 42 49 53 54 55 58 60 65 67 68 71 72 74 77 78 81 82 84 87 91 92 94 96 99

2600 to 04 06 09 14 to 17 20 22 25 31 32 34 36 37 40 to 43 47 51 52 56 to 59 62 63 65 67 68 69 71 to 75 78 to 83 85 87 88 90 to 99

2700 to 03 05 to 13 15 18 21 22 31 32 34 to 39 41 42 45 46 47 49 51 53 55 58 to 65 67 69 77 79 80 81 83 84 87 89 90 96 to 99

2801 to 07 10 to 16 18 to 21 24 to 27 30 31 32 34 35 38 39 40 45 47 51 54 57 58 65 66 68 69 70 72 73 75 77 83 88 91 93 95 97

2900 01 03 04 06 10 to 15 18 19 20 23 to 32 34 35 37 to 44 50 to 53 55 to 60 62 to 66 69 71 to 76 79 82 to 85 88 90 92 to 95 97 98

3000 01 02 10 11 14 19 28 to 31 34 36 48 51 53 to 58 60 61 64 65 66 69 70 73 74 77 79 80 81 83 84 86 88 92 to 95 97 98 99

3100 01 03 04 05 09 10 12 20 21 22 26 28 29 31 32 33 35 40 42 47 49 52 54 58 59 61 to 68 71 72 74 75 77 78 85 90 92 93 95 to 99

3203 04 06 07 09 10 12 15 to 20 24 25 27 to 32 35 to 38 45 46 49 to 53 57 to 61 63 67 to 72 75 76 78 82 to 88 90 93 94 95 98 99

3301 05 14 16 to 21 23 24 27 28 30 32 33 35 41 to 44 47 to 50 52 53 54 57 to 60 62 63 65 70 to 79 84 85 88 89 91 95 96 97

3400 01 03 to 07 09 10 11 18 to 30 33 36 37 38 40 41 43 44 46 48 50 to 53 58 63 64 65 69 72 73 75 to 78 80 84 86 87 88 91 to 99

3500 01 02 07 10 12 to 16 19 20 22 to 33 35 to 38 40 to 44 46 to 49 51 52 55 60 to 64 69 to 72 74 75 76 79 to 90 92 to 95 97 98 99

3600 02 03 05 07 09 11 12 13 20 21 25 26 27 and 3628

PRIZE WINNERS

The following students have stood first second and third throughout the entire State of Andhra Pradesh and will receive Prizes in due course in the shape of books.

STATE FIRST K Leelavathi, Roll No 2065 — Centre Nellore

STATE SECOND Ch Venkata Narasamma Roll No 3184 — Centre Markapuram

STATE THIRD Kotamati Rama Rao Roll No 911 — Centre Eluru

The results of the following numbers will be published later on 3306 to 3310

The results of the following numbers are withheld 2167 to 2201.

నికరాదాయ వివరాలు తెలియజేసేందుకు క్రొత్త ఫారాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

వివిధవర్గాలకు చెందిన వ్యక్తులూ, హిందూ అవిభక్త కుటుంబాలకు చెందినవారూ తమ నికరాదాయం వివరాలు తెలియజేస్తూ పంపే ఫారాలలో కొదిపాటి మార్పులు జరిగాయని 1970 మార్చి 10వ తేదీనాటి భారత ప్రభుత్వ అసాధారణ గెజెట్ లో ప్రత్యేకప్రకటనల కేంద్రమంత్రి ప్రకటించింది.

1970-71వ సంవత్సరానికి వ్యవసాయ భూములపై సంపదపన్ను విధించడంలేనూ లక్షకు మించిన జనభాగల పట్టణ ప్రాంతాలలోని భూములపైనా, భవనాలపైనా అదనపు సంపదపన్ను విధించే నిమిత్తం వాటిని గురించిన వివరాలు ప్రత్యేకంగా తెలియజేయాలని గానీ, వివరాలు నికరాదాయం తెలియజేసేందుకు సంబంధించి పరివారాలకూ సంస్థల మధ్య హక్కులవిషయంలో తగాదా రాకుండా చూడాలని, వ్యాపారస్థులకు వేర్వేరుగా నిర్భయంగా వ్యవహరించే అవకాశం కలుగజెయ్యాలనీ వారన్నారు. ఈ సమస్యపై చర్చ అసంపూర్తిగా ముగిసిందనీ, మే 23, 24 తేదీలలో తిరిగి ఢిల్లీలో జరిగే కార్యవర్గ సమావేశంలో దీనిపై చర్చ జరుగనుందని ప్రధాన కార్యదర్శి మిశ్రా పత్రికలవారికి చెప్పారు.

ఏ ఐ సి సి పదివాలయం, దేశంలోని రాజకీయ పరిస్థితిమీద, కాడ్ బాయ్ బిలుమీద రెండు నోట్సు తయారు చేసింది. వాటిని ఆధారం చేసుకుని తర్జనలు జరిగాయి

కాశ్మీరులో అడహాక్ కమిటీ

మీర్ కాసిం నాయకత్వాన ఉన్న జమ్మూ కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని రద్దు చేసి మరొక అడహాక్ కమిటీని కార్యవర్గం నియమించింది

దక్షిణభారత హిందీ ప్రచారసభ

మధ్యమ పరీక్షా ఫలితాలు

The following is the Provisional List of the Registered Numbers of the Candidates who have come out successful in the "MADHYAMA" Examination held in February, 1970 by the Dakshina Bharat Hindi Prachar Sabha Madras-17, in Andhra Pradesh

First class

16 19 20 68 69 78 96 160 81 86 256 68 70 342 81 82 463 64 505 52 68 617 42 708 43 54 71 89 93 94 843 49 51 56 60 95 911 36 38 39 48 59

1008 91 96 98 104 32 59 200 02 16 17 30 32 40 67 335 37 39 407 14 25 50 51 60 519 611 16 30 31 77 84 814 30 47 48 64 65 70 81 915 26 46 50 56 67 89 95

2048 52 65 77 82 86 102 16 19 35 36 227 342 72 to 75 84 85 86 91 422 83 to 86 550 660 61 84 89 714 43 44 88 817 23 56 905 21 36 46 67 68 70 80

3033 50 68 72 75 76 78 82 85 96 116 19 23 24 27 30 34 41 45 55 56 73 82 84 86 87 91 94 208 11 34 47 64 65 66 77 79 89 340 45 474 545 59

Second class

1 2 3 6 to 10 14 15 18 22 23 24 26 28 30 35 36 37 40 42 43 44 46 to 49 56 59 63 to 67 70 71 72 75 77 79 80 82 86 88 89 91 98 99

100 02 to 11 14 19 20 23 25 27 to 31 33 34 35 38 39 40 42 44 to 48 52 54 55 58 59 61 63 64 65 73 78 79 80 82 83 84 87 88 89 91 96 99

200 02 05 06 07 12 13 15 19 to 23 25 31 33 38 43 44 48 50 to 55 58 59 61 63 64 65 67 69 73 74 77 82 84 86 88 89 92 95 97

301 06 28 29 34 to 38 40 44 48 50 57 60 63 to 69 71 to 77 79 80 83 84 88 92 95 97 98 99

400 to 03 09 10 14 to 23 26 27 29 30 32 34 35 37 to 43 46 47 48 50 51 53 54 57 58 61 62 68 72 to 75 77 79 80 85 88 89 91 93 to 99

500 to 03 06 09 to 13 15 17 to 20 25 28 31 35 40 42 47 48 50 54 62 67 70 71 76 to 79 83 84 90 91 92 97

600 02 07 08 10 to 13 15 18 to 30 32 34 36 38 39 40 45 48 52 60 to 63 69 to 74 76 78 to 81 83 84 85 87 to 90 92 97

702 04 05 07 09 10 12 13 16 18 21 to 24 26 28 30 to 33 41 42 44 45 47 to 52 56 57 59 62 64 67 69 73 76 77 78 80 81 82 85 86 88 90 91

800 01 03 06 07 10 12 13 14 18 22 26 28 29 31 32 33 38 40 44 to 48 57 59 61 63 72 74 75 76 82 84 to 88 91 to 94

902 04 05 07 to 10 22 23 25 29 31 32 37 45 52 53 60 62 to 65 68 71 72 73 76 83 84 86 to 90 93 94 96 99

1001 04 to 07 09 16 17 20 21 22 24 28 29 31 to 35 37 39 40 46 47 49 50 52 53 54 57 60 64 to 68 70 73 75 76 79 to 90 94 95 99

1101 02 05 07 to 18 20 29 33 36 38 39 42 46 48 51 52 55 58 64 66 69 70 72 73 74 76 77 78 80 to 83 92 96 99

1201 03 04 07 09 11 13 14 15 24 26 28 29 33 37 46 to 50 52 53 55 56 57 59 62 64 65 66 68 69 70 72 77 79 80 81 83 86 87 90 93 98.

1300 01 03 05 06 14 15 18 24 to 27 30 32 33 34 36 38 40 41 42 44 47 to 51 55 63 66 70 75 to 82 84 90 97 99

1402 03 12 13 15 to 18 20 29 30 32 to 36 38 to 41 44 45 49 52 53 55 57 58 62 64 65 66 69 70 71 74 76 78 to 82 84 85 87 90 95 98

1504 08 11 13 14 15 18 21 to 25 27 to 33 35 to 39 42 43 46 to 52 54 to 58 60 62 to 78 80 81 83 84 86 91 92 97

1602 to 05 09 10 14 17 18 26 27 28 33 38 39 43 to 49 52 54 to 58 63 65 66 68 69 70 73 75 80 81 82 85 91 92 99

1701 to 08 11 to 15 17 19 24 25 28 30 33 34 35 37 38 42 48 49 50 54 56 to 59 63 66 69 71 76 79 80 81 91 92 95 96.

1800 01 02 09 15 16 18 19 20 22 25 26 27 29 31 32 33 35 36 37 39 to 42 46 50 51 53 55 57 63 66 to 69 75 76 78 79 80 82 84 88 89 90 91 93 94 98

1900 01 03 04 06 09 10 11 13 14 17 22 23 27 to 30 32 33 34 36 37 39 40 42 to 45 48 51 52 58 68 70 71 72 75 to 79 81 85 to 88 90 91 92 96 to 99

2000 03 07 09 13 15 to 20 23 to 27 31 34 39 45 50 53 55 59 to 62 67 to 71 74 75 76 78 79 80 81 83 84 87 89 90 92 93 94 96 to 99

2101 03 to 12 15 17 20 21 25 to 28 30 32 34 37 48 49 50 55 56 60 63 64 65

2203 10 13 15 16 17 19 21 22 28 to 33 36 to 44 54 57 58 59 65 68 70 72 73 75 78 88 90 91 94 95 96 98

2300 to 03 06 07 12 15 19 21 22 23 26 27 28 31 34 35 36 38 39 40 44 45 47 50 52 56 57 58 61 63 76 to 79 83 87 to 90 97

2400 01 03 04 05 07 09 23 28 to 35 38 to 47 50 51 55 58 60 to 66 70 to 80 82 87 to 99

2500 to 17 19 20 21 23 24 25 29 to 34 36 38 39 41 42 49 53 54 55 58 60 65 67 68 71 72 74 77 78 81 82 84 87 91 92 94 96 99

2600 to 04 06 09 14 to 17 20 22 25 31 32 34 36 37 40 to 43 47 51 52 56 to 59 62 63 65 67 68 69 71 to 75 78 to 83 85 87 88 90 to 99

2700 to 03 05 to 13 15 18 21 22 31 32 34 to 39 41 42 45 46 47 49 51 53 55 58 to 65 67 69 77 79 80 81 83 84 87 89 90 96 to 99

2801 to 07 10 to 16 18 to 21 24 to 27 30 31 32 34 35 38 39 40 45 47 51 54 57 58 65 66 68 69 70 72 73 75 77 83 88 91 93 95 97

2900 01 03 04 06 10 to 15 18 19 20 23 to 32 34 35 37 to 44 50 to 53 55 to 60 62 to 66 69 71 to 76 79 82 to 85 88 90 92 to 95 97 98

3000 01 02 10 11 14 19 28 to 31 34 36 48 51 53 to 58 60 61 64 65 66 69 70 73 74 77 79 80 81 83 84 86 88 92 to 95 97 98 99

3100 01 03 04 05 09 10 12 20 21 22 26 28 29 31 32 33 35 40 42 47 49 52 54 58 59 61 to 68 71 72 74 75 77 78 85 90 92 93 95 to 99

3203 04 06 07 09 10 12 15 to 20 24 25 27 to 32 35 to 38 45 46 49 to 53 57 to 61 63 67 to 72 75 76 78 82 to 88 90 93 94 95 98 99

3301 05 14 16 to 21 23 24 27 28 30 32 33 35 41 to 44 47 to 50 52 53 54 57 to 60 62 63 65 70 to 79 84 85 88 89 91 95 96 97

3400 01 03 to 07 09 10 11 18 to 30 33 36 37 38 40 41 43 44 46 48 50 to 53 58 63 64 65 69 72 73 75 to 78 80 84 86 87 88 91 to 99

3500 01 02 07 10 12 to 16 19 20 22 to 33 35 to 38 40 to 44 46 to 49 51 52 55 60 to 64 69 to 72 74 75 76 79 to 90 92 to 95 97 98 99

3600 02 03 05 07 09 11 12 13 20 21 25 26 27 and 3628

PRIZE WINNERS

The following students have stood first second and third throughout the entire State of Andhra Pradesh and will receive Prizes in due course in the shape of books.

STATE FIRST K Leelavathi, Roll No 2065 — Centre Nellore

STATE SECOND Ch Venkata Narasamma Roll No 3184 — Centre Markapuram

STATE THIRD Kotamati Rama Rao Roll No 911 — Centre Eluru

The results of the following numbers will be published later on 3306 to 3310

The results of the following numbers are withheld 2167 to 2201.

డెటాసేటర్సు కంపెనీ లాకౌటు అక్రమం

ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కార్మిక సంఘం నాయకుని అభ్యర్థన

హైదరాబాద్, ఏప్రిల్ 24

ఘట్టానికి విఘ్నంగా లాకౌటు చేసిందనుకు ఇండియన్ డెటా సేటర్స్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం మీద తగిన చర్యలు తీసుకోవాలని ఆ కంపెనీ సిబ్బంది కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె ఎస్ రామదాసు ఒక పత్రికా ప్రకటనలో అభ్యర్థించారు.

తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం తాము సమ్మె చేయాలని నిర్ణయించుకున్నట్లు కార్మిక సంఘం సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత ఈ నెల 24వ తేదీ అర్ధరాత్రినుండి ఇండియన్ డెటా సేటర్స్ కంపెనీ ఉత్పత్తి విభాగాలన్నింటిలోనూ పనినిలిపివేశారు.

కార్మికులు పనిచేయకుండా నిరోధించినందువల్ల లే-ఆఫ్ చేయనున్నట్లు నోటీసు వచ్చిందని మేనేజ్‌మెంటు వారు చేసిన ప్రకటనను ఖండిస్తూ కార్మికులు ట్రిబ్యూనల్ అవార్డులో మేనేజ్‌మెంటువారు సేర్చిన్న స్థాయిని అనుసరించి కార్మికులు ఉత్పత్తి నిలిపివేస్తున్నారు మేనేజ్‌మెంటువారి దగ్గరనే కార్మికులు లాకౌటు ప్రకటించినందుకు ఇండియన్ డెటా సేటర్స్ కంపెనీ యాజమాన్యం పైదర్యాప్తు తీసుకోవాలని శ్రీ రామదాసు అభ్యర్థించారు మేనేజ్‌మెంటు రాయ మనుషులై కార్మికులను యాకులుగా పోజులుకొడుతూ కార్మికోద్యమాన్ని తిప్పుదామనుకుంటే వారి నుండి జాగ్రత్తగా ఉండాలని కార్మికులను ఆయన హెచ్చరించారు.

కరవుభత్యానికై కాలేజీ టీచర్ల రిట్

హైదరాబాద్, ఏప్రిల్ 24

1967 జనవరిలోను అదనం

బ్రహ్మానంద చిత్రపురిలో నీటి సరఫరాకు ఉపయోగపడే టాంక్‌ను ఉపముఖ్యమంత్రి జె. వి. నరసింగరావు శంకుస్థాపన చేసిన దృశ్యం

భూస్వాములనుహతమార్చే కార్యక్రమాన్ని తీవ్రతరం చేయాలనినక్సలైట్ పార్టీవిజ్ఞప్తి

లక్నో ఏప్రిల్ 24 (యు. ఎస్. వి.) పాయుడు తిరుగుబాటును అధికారాన్ని చేజిక్కించుకోవడానికి భూస్వాములను, వర్గ శత్రువులను నాశనంచేసే కార్యక్రమాన్ని తీవ్రతరం విస్తృతం చేయాలని మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ తన సభ్యులకు విజ్ఞప్తి చేసింది.

గత సంవత్సరపు సెప్టెంబర్ నెల నుండి ఇప్పటివరకు పశ్చిమ బెంగాల్‌లోని 15 జిల్లాలలోని 60 మంది వర్గ శత్రువులను హతమార్చినట్లు పార్టీ తెలియజేసింది.

మార్క్సిస్టు- లెనినిస్టుపార్టీ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీకార్యదర్శి "దేశవ్రతి" పేరిటగా విజ్ఞప్తిచేస్తూ సంపాదకీయం వ్రాసినది.

కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు పార్టీలను రివిజనిస్టులని పేర్కొంటూ, ఆ రెండు పార్టీలు వర్గ శత్రువులతో కలసిపోవడానికి సిద్ధపడ్డాయని తెలియజేసింది.

మార్క్స్ లెనిన్, మావో బోధనలపై కృతి నిశ్చయంతో ఉన్న మార్క్సిస్టు- లెనినిస్టు పార్టీ ఒక్కటే ప్రజలలో విప్లవ చైతన్యాన్ని తీసుకరాగలుగుతుంది.

ఈ సంవత్సర కాలంలో పార్టీ సాధించిన విజయాలు ఎన్నో వున్నాయి.

నక్సల్ బరి, శ్రీకాకుళంలో పోరాటం ప్రారంభమైన తరువాతి మావో ఆలోచనా విధానంలోనిస్థాపితుడైన శ్రీ చారు మజుందార్ మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీని స్థాపించారు.

ఏదారీ దొరకక అయోమయ పరిస్థితిలో ఉన్న దేశ ప్రజలకు ఈ కొత్త పార్టీ దిశగా లభించడంతో ఉద్యమం దావానలంలా పది రాష్ట్రాలకు వ్యాపించింది

మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ అవతరించిన ఒక్క సంవత్సరంలోనే అధికారపరంగా సమాప్తి లోపించింది పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఐక్య సంఘటన పడిపోయింది. రాష్ట్రపతి పరిపాలన ఏర్పడింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందని ఆ సంపాదకీయంలో వివరించారు.

మనదేశంలో అమెరికా సైనిక అధికారుల పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

మనదేశంలో మూడు రోజులపాటు పర్యటించే నిమిత్తం, అమెరికాలోని జాతీయ సైనిక కళాశాల తొలుతగా 40 మంది విద్యార్థులు, 11 మంది అధ్యాపకులు, లేఫ్ట్ నెంట్ జనరల్ జేవిడీ ఆర్. బోల్ నాయకత్వం క్రింద కాబూల్ నుండి వచ్చిన ఇక్కడకు వచ్చారు రక్షణ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్, సదాతి దళ సిబ్బంది ప్రధానాధికారి జనరల్ ఎస్. హెచ్. ఎఫ్. జె మానెక్షా నౌకా దళ సిబ్బంది ప్రధానాధికారి ఎడ్మిరల్ ఎస్.ఎమ్.నందా వైమానిక దళ సిబ్బంది ఉపప్రధానాధికారి ఎయిర్ మార్షల్ పి.సి.దేవ్‌సింగ్ మా వారుకలుసుకొన్నారు నేడు వారు ఆగ్రానగరం సందర్శించారు రేపు వారు ఇక్కడి నుంచి రాజధానికి బయలు దేరుతారు.

మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా వున్నదా? లేకపోతే చాలా అనుభవములడ్డా!! మలిక్‌ను

సెక్స్ స్పెషలిస్టు సంప్రతించండి బలహీనతకు, వరాల బలహీనతకు. స్త్రీ పురుషుల ఈ మైథున రోగాలకు ఎక్కడ చిత్రమైన చికిత్స చేయబడును. గత 150 సంవత్సరాలనుంచి విద్యకు నోచని వారి ఇంట సంతోషకారంపర్యముగా వచ్చుచున్నదని మనుగడుడు. అయినను మీరు సంప్రతించి కొత్త జీవితమును, కొత్త శక్తిని, బలాన్నిహరించి మీ దాంపత్య జీవితాన్ని ఎందుకు సుఖమయం చేసుకోకూడదు చికిత్స గోప్యముగా నంబడును రుసుములు యాంతాలతో చికిత్స చేయబడును పెంటనే సంప్రదించుడు

సంప్రతించు వేళలు ఉదయం 9-00 నుంచి 1-00 వరకు 5-00నుంచి 8-00 వరకు. ఫోన్ నంబర్ 35401 ఆదివారాలు సహా డిస్పెన్సరీ తెరచి వుంటుంది

మోడరన్ డిస్పెన్సరీ

పెద్ద టేకుటాకీసువద్ద, సుల్తాన్‌బజార్, నారాయణగుడ రోడ్డు, హైదరాబాద్

గమనిక పరిసరాలు పొరుగుకు శుభవార్త. మీ పరిసరాలలో డాక్టర్ మలిక్ ను 24-4-70 నుంచి 30-4-70 వరకు వ్యక్తిగతంగా సంప్రదించండి. చిరునామా: డా॥ హేశ్వరీ లాడ్డీ, స్టేషన్ రోడ్, పరిసరాలు.

(B.A.P.)

లిప్టన్

హిమాలయన్ గోల్డెన్ డస్ట్

ఎందుచేతననగా, లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ సామాన్యమైన టీ కాదు. ప్రపంచ ప్రజలందరికీ మరిపించే వంటకాలు యిందులో పుష్కలంగా వున్నాయి.

పరిపక్వమైన చిక్కదనం, బ్రహ్మాండమైన రుచితో ఈ తేనె మేలైన పానీయం. అంతేకాదు, ప్రతి పొట్లమునుంచి ఎన్నో కప్పుల టీ లభిస్తుంది. పేపింయటకు, యిచ్చుటకు కూడా చాలా వంతోపయోగకరము.

అందుకే ప్రజల అభిమానము పొందినది.

లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ.

LIPTON లిప్టన్స్ అంటే మంచి టీ

HGC-9 TEL

సోషలిస్టు సమాజ వ్యవస్థ నిర్మాణ దృష్టితో ప్రజా సమస్యల పరిష్కారం

హైదరాబాద్ డి సి సి సమావేశంలో నరసారెడ్డి సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 24 (ఎ ఎస్ ఎస్)

కాంగ్రెస్ వాదులు ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకుని వారి సమస్యలను సోషలిస్టు సమాజ వ్యవస్థ నిర్మాణ దృష్టితో పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పి నరసారెడ్డి ఉద్బోధించారు

బొంబాయి కాంగ్రెస్ మహాసభ తీర్మానాన్ని అనుసరించి యీ కృషి కొనసాగాలని ఆయన అన్నారు.

హైదరాబాదుజిల్లా కాంగ్రెస్ కమిటీ పర్యవసాన సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇలాఅన్నారు. తెలంగాణ సమస్య ప్రధానంగా ప్రాంతీయ అసమానతలు అడ్డంకుగా మారుబడిన తీరానికి సంబంధించినదేనని శ్రీ నరసారెడ్డి అన్నారు.

నిరుద్యోగం అరికి మాంద్యపరిస్థితుల వల్ల ప్రేరేపిత సమస్యలను అదనుగా తీసుకొని కొందరు నాయకులు ప్రజా సమస్యల పరిష్కారం పేర్నాటులోనే ఉన్నారనితెప్పుడు ప్రచారం చేస్తున్నారని శ్రీ నరసారెడ్డి అన్నారు. ప్రధాని ఇందిరాగాంధీ అమలుపరిచిన పథకాన్ని పక్షిమంగా అమలు చేస్తే తెలంగాణ సమస్య పరిష్కారం కాగలదని శ్రీ నరసారెడ్డి అన్నారు

అంతకుముందు డాక్టర్ ఎం ఎస్ లక్ష్మీనరసయ్య శ్రీ కైలాస్ రెడ్డి శ్రీమతి కోడామిత్రి ప్రభృతులు, కాంగ్రెస్ నాయకులు ప్రసంగించి హైదరాబాద్ డి. సి. సి. అధ్యక్షులు శ్రీ జనార్దన్ మోహన్ రెడ్డి స్వాగతం చెప్పారు

రవీంద్రభారతిలో పొదుపు ఉద్యమంపై నాటిక ప్రదర్శన

హైదరాబాద్, ఏప్రిల్ 24

రవీంద్రభారతిలో ఇటీవల పాఠశాల విద్యార్థుల బృందం వారి అధ్యాపకులతో పొదుపు ఉద్యమం గురించి సాంస్కృతిక ప్రదర్శన జరిగింది.

పంచాయతీ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రారంభోపన్యాసం చేశారు. పొదుపు ఉద్యమంవల్ల రాష్ట్రం పురోభివృద్ధి చెందగలదని మంత్రి అన్నారు

ఆ తరువాత పోతూరి పొదుపుపై మంచితనం నాటికను ప్రదర్శించారు.

రవీంద్ర నాట్యకళా సమితి వారు శ్రీ గోపాల్ రెడ్డి అధ్యక్షతలో గొల్లకిడి చెప్పారు.

ఎడ్మిరల్ నందా నికోబార్ దీవుల సందర్శన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

అండమాన్ నికోబార్ దీవులలోని నౌకాదళ సామర్థ్యం సిబ్బందికి ప్రస్తుతం ఇస్తున్న శిక్షణను తీవ్రం చేయాలసిన అవసరం ఎంతైనా ఉన్నదనీ ఈ శిక్షణను మరింత ప్రయోజనకరంగా రూపొందించాలనీ నౌకాదళ సిబ్బంది ప్రధాన అధికారి ఎడ్మిరల్ ఎస్. ఎమ్ నందా అన్నారు అండమాన్ నికోబార్ దీవులలో ఇటీవల కలుగుతున్న మార్పులను పర్యటించిన సందర్భంగా ఆయన ఆవిధంగా అన్నారు.

నౌకాదళ సిబ్బంది ప్రధానాధికారి పదవిని స్వీకరించి తర్వాత ఈ దీవులలో సందర్శించడం మొదటిసారి కాగా డిప్యూటీ ఎడ్మిరల్ నందా ఇక్కడి ఏర్పాటు చేసిన నౌకాదళ స్థావరాన్ని పరిశీలించారు నౌకాదళం తాలూకు తూర్పుమండలం ప్రధానాధికారి యి ఫ్లాగ్ అధికారి రియర్ ఎడ్మిరల్ కె ఆర్. నాయర్, ఎడ్మిరల్ నందా వెంట ఉన్నారు. పోర్టుబ్లెయర్ వద్ద నౌకాదళానికి కిల్చిన్నున్న పదవులను ఆయన పరిశీలించారు ధాన్యకారి ఆసుపత్రి నిర్మాణం నిమిత్తం ఆయన శిలకిచారు. ఈ ఆసుపత్రి నిర్మాణంలో, పోర్టుబెయిర్ వాసులకు మంచినీటి కొరత తీరుతుంది.

బొలారంలో నేడే అంబేద్కర్ జయంతి

హైదరాబాద్, ఏప్రిల్ 24

మైదుల్లు కులాల హక్కులపరిరక్షణ సంఘం బొలారం శాఖ ఆధ్వర్యంలో 25వ తేదీ శనివారం సాయంత్రం 6-30 కి డాక్టర్ అంబేద్కర్ 79వ జయంతి ఉత్సవం జరుగుతుంది. బొలారం సాయినాథపురంలో జరిగే సభలో హైకోర్టు న్యాయవాదులు పి హెచ్. చంద్రశేఖర్, వేదాంతిరావు ఉస్మానియా సెట్ సభ్యులు శ్రీ రామదేవ్ భాషుగారి తదితరులు ప్రభృతులు పాల్గొంటారు.

నిరాహార దీక్షకు సీనియర్ లెక్చరర్ల నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24

విద్యాశాఖ కిలోర్డు అధికారుల 'పాషిక నిర్యాణకు' నిరసనగా పదే నెల మొదటి వారంలో సీనియర్ లైన్ ఇన్ స్ట్రక్టర్లు నిరాహారదీక్ష ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ బోర్డు తెలంగాణ విభాగపు సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి.ఎస్ ఆచార్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

సీనియర్ లైన్ ఇన్ స్ట్రక్టర్లు 1964వ సంవత్సరపు ఇంక్రిమెంట్లను కావాలని బోర్డు అధికారులు ఆపివేసినారనీ ఇటీవల రెండు జోనులకు చెందిన సీనియర్ లైను ఇన్ స్ట్రక్టరుకు ఈ ఇంక్రిమెంట్లను ఇచ్చి మూడవ జోను వారికి సమ్మతి లేదనీ, అధికారులు పాక్షిక దృష్టితో వ్యవహరిస్తున్నారనీ ఆయన ఆరోపించారు.

వినోబానగర్ బస్తీకమిటీ

సికిందరాబాద్ ఏప్రిల్ 24

లాలీ పేటలోని వినోబానగర్ బస్తీ కమిటీకి తొమ్మిదిగురు సభ్యులను ఎన్నుకున్నారు.

అధ్యక్షులు ఎస్.ఎన్ నరసింహ, ఉపాధ్యక్షులు జి బాబురావు ప్రధాన కార్యదర్శి బి రాజుస్వామి సహాయ కార్యదర్శి జి రాజయ్య, కోశాధ్యక్షులు బి. మల్లేశ్ విరుగాక బి పార్థసారథి, దిండిబరిపిల్ జి నరసింహ, ఎం. మల్లేశ్వరరావు, బాల్ రామ్, అబ్దుల్ రహమాన్ బి. బాల్ రాజు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

యాత్రాకేంద్రంగా భద్రాచలం

అభివృద్ధి అవకాశాలపై మంత్రి చర్చలు

హైదరాబాదు, ఏప్రిల్ 24

సమాచార పౌర సంబంధాల మంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు గత మంగళవారం భద్రాచలంలో పత్రికాప్రతినిధుల సమావేశంలో మాటాడుతూ పాకుస్థాయిలో పాకుసహాయ పౌర సంబంధాధికారి పదవి స్వతంత్రంగా ఉండాలని చెప్పారు

జిల్లా పౌర సంబంధాధికారి పదవులను గురించి మాటాడుతూ ఆయనప్రభుత్వానికి పత్రికలకు మధ్య అనుసంధాన కర్తగా వ్యవహరించాలని ఆయన స్వతంత్రజిల్లా అధికారిగా వ్యవహరించాలని మంత్రి అన్నారు.

భద్రాచలాన్ని యాత్రాకేంద్రంగా అభివృద్ధిపరచే అవకాశాన్ని గురించి మాటాడుతూ ఇక్కడ సంవత్సరం పొడుగునా అనేకమంది యాత్రికులు వస్తూ ఉంటారు కనుక ఇక్కడ యాత్రాకేంద్రాన్ని కలకోల్పాలని మంత్రి చెప్పారు.

ఆ తరువాత, ఖమ్మంలో పాకు సహాయ పౌర సంబంధాధికారుల సమావేశంలో మాటాడుతూ, ప్రభుత్వ ప్రధాన విధానాలను కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేనూ, వాటిపట్ల ప్రజలనుండి అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేసే విషయమై సమాచార పౌర సంబంధాలు ప్రముఖపాత్ర వహించాలని మంత్రి చెప్పారు. సమాచార పౌర సంబంధాలు ప్రభుత్వానికి చక్షుశ్రోత్రేంద్రియములుగా పనిచేయాలని చెప్పారు. పాకు సహాయ పౌర సంబంధాధికారులు ఉన్న సౌకర్యాలను సంపూర్ణంగా వినియోగించి ప్రభుత్వ కార్యక్రమాలపాలను ప్రచారమివ్వాలని ఉద్బోధించారు ప్రభుత్వం వీరి సర్వీసు పరిస్థితులను మెరుగుపరచడానికితగిన శ్రద్ధ వహిస్తుందని ఆయన హామీ ఇచ్చారు

అంతకుముందు మంత్రికి ఇన్‌చార్జి జిల్లా పౌరసంబంధాధికారి శ్రీ కె ఎస్ రామానందరావు స్వాగతం చెప్పారు. జిల్లా పాకు సహాయ పౌర సంబంధాధికారుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. నరసింహస్వామి కృతజ్ఞతాభివందనాలు సమర్పించారు.

"కార్పొరేషన్ వ్యవహారాలపై సి.బి.ఐ. దర్యాప్తు"

గోస్వామి, రహమత్ అలీ అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ పై గల అక్రమవ్యవహారాలను సంబంధించిన ఆరోపణలపై సి.బి.ఐ. ద్వారా దర్యాప్తు జరిపించవలసిన ఉందని ఇద్దరు కార్పొరేటర్లు శ్రీ దేవేంద్రపురిగోస్వామి పయ్యిద్ రహమత్ అలీ అభిప్రాయపడ్డారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ గోస్వామి ఆంధ్రభూమి ప్రతినిధితో మాటాడుతూ కార్పొరేషన్ పని చేస్తున్నతీరును పరిశీలించడానికి అధికారిని నియమించితిమాత్రిన లాభంలేదన్నారు

కార్పొరేషన్‌లో అవినీతిని తొలగించాలని ప్రభుత్వం గట్టిగా కోరుతున్నట్లయితే సి.బి.ఐ. ద్వారా దర్యాప్తు జరిపించాలని ఆయన అన్నారు.

కార్పొరేషన్ పట్ల ప్రజలకు విశ్వాసం పోయిందని ఆయన అన్నారు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఆకాయితపన్ను రద్దు చేసారని, ఆకాయి పన్ను రద్దు చేసేటప్పుడు ఆయనగాని ప్రభుత్వంగాని కార్పొరేషన్‌ను సంప్రతించలేదని శ్రీ గోస్వామి అన్నారు.

ఆకాయి పన్ను ఉంటే కార్పొరేషన్‌కు యేటా 1 20 కోట్ల ఆదాయం ఉండేదని ఆయన అన్నారు

పాయింటు చెప్పిన రహమత్ అలీ కార్పొరేషన్ వ్యవహారాలను పరిశీలించడానికి అధికారి నియామకానికి హామీ ప్రకటించారు

ఆకాయి పన్ను రద్దు చేయడంవల్ల నష్టకలు లాభిడానని ఆయన అన్నారు.

ఆకాయి రద్దుచేసినందుకు నష్ట పరిహారం క్రింద ఇస్తున్న 45 లక్షలు పరిపోదని ఆయన అన్నారు

నగరంలో పనులయ్యే అమ్మకం పన్నులో కార్పొరేషన్‌కు వాటా కావాలని అది సాధ్యం కాకపోతే అమ్మకపన్ను మీద సర్చార్జి వేయాలని ఆయన సూచించారు.

వ హరాల పన్నుగురించి చెప్పుతూ నగరంలో కొండమరమ్మతులకోసం యేటా 16 లక్షలు ప్రభుత్వం ఇవ్వడం అవసరమని ఆయన అన్నారు

కార్పొరేషన్ చట్టాన్ని సవరించాలని. చట్టం చాలా భూయిష్టంగా ఉందని ఆయన అన్నారు

పార్వతీపురం నక్సలైట్ కేసువిచారణకు మరో ప్రత్యేక కోర్టు:ప్రభుత్వయోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24

రాష్ట్రపోలీసు నేరపరిశోధన విభాగం అధికారులు "పార్వతీపురం నక్సలైట్ కేసు" దర్యాప్తు పూర్తిచేశారు. శ్రీకాకుళం విశాఖపట్టణం గుంటూరు, నెల్లూరు చిత్తూరు అనంతపురం జిల్లాలలో మార్క్సిస్టు లెనినిస్టు కమ్యూనిస్టు పార్టీ హింసాయుత వ్యవస్థనుకూలిపి పార్వతీపురం నక్సలైట్ కేసు అని వ్యవహరిస్తున్నారు

ఈ కేసులో మొత్తం 80 నేరాల క్రింద 148 మందిని పోలీసులు ఇప్పటికి నిందితులుగా పేర్కొన్నట్లు తెలుస్తున్నది. డి ఎస్. పి శ్రీ వీరాచారి రెడ్డి కేసు దర్యాప్తు చేసినారు.

ఈ రెండవ కుట్రకేసు విచారణకు కూడా ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

కాపలి హత్యకేసు వల్ల చెరుపు దోపిడీ కేసువంటి నేరాలకు యీ నక్సలైట్ కార్యక్రమాలకు సంబంధం వున్నదనికూడా పోలీసులు భావిస్తున్నారు.

రవీంద్రభారతిలో పొదుపు ఉద్యమంపై నాటిక ప్రదర్శన

హైదరాబాద్, ఏప్రిల్ 24

రవీంద్రభారతిలో ఇటీవల పాఠశాల విద్యార్థుల బృందం వారి అధ్యాపకులతో పొదుపు ఉద్యమం గురించి సాంస్కృతిక ప్రదర్శన జరిగింది.

పంచాయతీ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రారంభోపన్యాసం చేశారు. పొదుపు ఉద్యమంవల్ల రాష్ట్రం పురోభివృద్ధి చెందగలదనీ మంత్రి అన్నారు

ఆ తరువాత పోతూరి పొదుపుపై మంచితనం నాటికను ప్రదర్శించారు.

రవీంద్ర నాట్యకళా సమితి వారు శ్రీ గోపాల్ రెడ్డి అధ్యక్షతలో గొల్లకిడి చెప్పారు.

మహబూబ్ కాలేజి సెన్యు టీచరుకు విద్యార్థుల వీడ్కోలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24

మహబూబ్ కాలేజి సెన్యు టీచరు శ్రీ వి రామ్మోహన్ రెడ్డి జూనియర్ లెక్చరర్ గా నియమితులైన సందర్భంలో ఆయనకు కాలేజి 12వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికి సన్మానం చేశారు కాలేజి విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ ఎస్ శశిశేఖర్ అతిథులకు స్వాగతం చెప్పారు సభలో శ్రీయుతులు వి ఆర్ కె. రెడ్డి పి హెచ్. వి రామకృష్ణ, బి. సత్యప్రసాద్ ప్రసంగించారు.

ఉస్మానియా యూనివర్సిటీకి జర్నలిజం గ్రంథాల బహూకరణ

హైదరాబాద్ ఏప్రిల్ 24

జర్నలిజంపై పరిచయ సాధనాలపై రచించిన గ్రంథాలను అమెరికా సాంస్కృతిక కేంద్రం డైరెక్టరు దేవిడ్ గ్రే ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని జర్నలిజం శాఖకు ఇటీవల అందజేశారు. సానిక అమెరికా సమాచార కేంద్ర వీటిని విరాళంగా ఇచ్చింది.

సమకాలిక సాంఘిక, ఆర్థిక: రాజకీయ ధోరణులను జర్నలిస్టులు అర్థం చేసుకోవలసిన అవసరం, ఎంతైనా ఉందనీ శ్రీ గ్రే ఈ సందర్భంలో అన్నారు.

సాంఘిక శాస్త్రాన్ని ఆకళింపు చేసుకోవడంలో విద్యార్థులకు ఈ గ్రంథాలు తోడ్పడతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

జర్నలిజం శాఖ అధ్యక్షుడు శ్రీ జి.శ్రీధర్ ఈ గ్రంథాలను [illegible] ఇచ్చిన అమెరికా సమాచార కేంద్రానికి కృతజ్ఞతలు చెప్పారు.

కాపుసారా అమ్మిన ఇద్దరు వ్యక్తులకు 6 నెలల జైలుశిక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24

రామలు. ఉరయ్య అనే ఇద్దరు వ్యక్తులు [illegible] అమ్ముతున్నారని [illegible] పోలీసులు [illegible] పట్టుచెయ్య.

26 న వెనుకపడిన తరగతుల సంఘాల ప్రతినిధులసమావేశం

